ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ.06.11.2025 సమయం.18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలు పై స్పష్టతనివ్వాలని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి డిమాండ్ చేశారు.
2. ప్రజలకు ప్రభుత్వ ఆసుపత్రుల పట్ల నమ్మకం పెంచేలా, నాణ్యమైన వైద్య సేవలు అందించాలని వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ్ తమ శాఖలో కొత్తగా నియమితులైన అధికారులకు సూచించారు.
3. కరీంనగర్ లోని శాతవాహన విశ్వవిద్యాలయం స్నాతకోత్సవం రేపు జరుగుతుంది. గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఛాన్స్ లర్ హోదాలో హాజరవుతారు.
4. రాగల 24 గంటల్లో రాష్ట్రంలోని పలు జిల్లాల్లో తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు కురుస్తాయని వాతావరణ కేంద్రం తెలిపింది.

-----------------------------

కిషన్ రెడ్డి

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయలేదని, అన్నీ సమస్యలకు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణమే సమాధానంలా వ్యవహరిస్తోందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి వ్యాఖ్యానించారు. ఆ హామీల అమలుపై స్పష్టతను ఇవ్వాలని, నిరుద్యోగ భృతి, ఆడపిల్ల పెళ్ళికి ఇస్తామన్న బంగారం, విద్యార్థినులకు స్కూటీల పథకాలు ఎప్పటికీ అమలుచేస్తారో విస్పష్టంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. హైదరాబాద్ ప్రెస్ క్లబ్ లో ఈ రోజు మీట్ ద ప్రెస్ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, జూబిలీ హీల్స్ నియోజక వర్గ వెనకబాటుతనానికి కాంగ్రెసు,బీఆర్ఎస్ పార్టీలు బాధ్యత వహించాలని అన్నారు. ఈ నియోజక వర్గానికి సుదీర్ఘకాలం ప్రాతినిధ్యం వహించిన కాంగ్రెసు, గత 12 ఏళ్ళుగా ప్రాతినిధ్యం

వహించిన బీఆర్ఎస్ నియోజకవర్గ వెనకబాటుతనానికి బాధ్యులని అన్నారు. నగరం నడిఒడ్డున ఉన్నా బస్తీలలో కనీస మౌలిక వసతులు కొరవడ్డాయని ఆయన ఆరోపించారు. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ పునరాభివృద్ధి పనులు దాదాపు సగం మేర పూర్తయ్యాయని, రీజనల్ రింగ్ రోడ్డు పనులు త్వరలో ప్రారంభం అవుతాయనీకిషన్ రెడ్డి చెప్పారు.

వచ్చే ఏడాది మార్చి వరక సీసీఐ పత్తి కొనుగోలు చేస్తుందని, ఈ విషయంలో రైతులు ఆందోళన చెందనవసరంలేదని కిషన్ రెడ్డి ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. పత్తిలో తేమ శాతం తగ్గేలా రైతులు దానిని ఆరబెట్టుకొని మార్కెట్ కు తీసుకువెళ్లాలని సూచించారు.పత్తి కొనుగోలుకు తాత్కాలికంగా వెయ్యి మంది పైగా ఉద్యోగులను నియమించినట్లు చెప్పారు.

**MSL**

-----------------------

**దామోదర రాజనర్సింహ్**

ప్రజలకు ప్రభుత్వ ఆసుపత్రుల పట్ల నమ్మకం పెంచేలా, నాణ్యమైన వైద్య సేవలు అందించాలని వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ్ తమ శాఖలో కొత్తగా నియమితులైన అధికారులకు సూచించారు. ఈ శాఖలో పనిచేసే అవకాశం దక్కడం ఎంతో అదృష్టమని, అనారోగ్యంతో బాధపడే వారికి సేవ చేసే అవకాశం కలుగుతుందని ఈ రోజు తనను కలిసిన అధికారులను ఉద్దేశించి అన్నారు. ప్రభుత్వం ప్రతి జిల్లాలో డే కేర్ క్యాన్సర్ సెంటర్లు ఎన్ సీడీ క్లినిక్ లు ఏర్పాటు చేసిందని గుర్తు చేశారు. గ్రామీణ ప్రాంతాలకు కూడా కార్పొరేట్ వైద్యం అందేలా ప్రభుత్వం సాంకేతికతను ప్రవేశపెట్టిందని, దీనిని అధికారులు సమర్థంగా వినియోగించాలని సూచించారు.

**పీటీసీ - సంగారెడ్డి**

-----------------------

**కరీంనగర్ - గవర్నర్**

కరీంనగర్ శాతవాహన విశ్వ విద్యాలయం రెండవ స్నాతకోత్సవం రేపు నిర్వహిస్తారు. గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ విశ్వ విద్యాలయం ఛాన్స్ లర్ హోదాలో హాజరవుతారు. ఇందుకు సంబంధించి భద్రతా ఏర్పాట్లు జరుగుతున్నాయని, ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు స్నాతకోత్సవం నిర్వహిస్తామని విశ్వ విద్యాలయం ఉప కులపతి ఆచార్య ఉమేష్ కుమార్ తెలిపారు. 2008వ సంవత్సరంలో ప్రారంభమైన విశ్వ విద్యాలయంలో ఇప్పటివరకు ఒకసారి మాత్రమే స్నాతకోత్సవం నిర్వహించారు. హైదరాబాద్ కేంద్రీయ విశ్వ విద్యాలయం ఉప కులపతి బి.జె. రావు ఈ కార్యక్రమానికి హాజరవుతారు.

**పీటీసీ - కరీంనగర్**

---------------------------

**డీఎస్పీ శిక్షణ**

రాష్ట్రంలో గ్రూప్-1 ద్వారా నియమితులైన డీఎస్పీలకు హైదరాబాద్ పోలీస్ అకాడమీలో శిక్షణ తరగతులు ఈ రోజు ప్రారంభమయ్యాయి. 112 మంది డీఎస్పీలు శిక్షణ పొందుతున్నారు. ఇంత మంది శిక్షణ పొందుతున్న అతిపెద్ద బ్యాచ్ ఇదేనని శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించిన డీజీపీ శివధర్ రెడ్డి చెప్పారు. మహిళా డీఎస్పీలు భావి తరానికి ఆదర్శంగా నిలవాలని ఆయన అన్నారు. అకాడమీ డైరెక్టర్ అభిలాష్ బిస్త్ కార్యక్రమంలో పాల్గొన్నారు.

**డెస్క్**

---------------------------

వందేమాతరం

జాతీయగీతం- 'వందేమాతరం' గీతాలాపన ప్రారంభమై 150 సంవత్సరాలు పూర్తైన సందర్భంగా కేంద్ర సాంస్కృతిక మంత్రిత్వ శాఖ రేపటి నుంచి ఏడాది పొడవునా ప్రత్యేక కార్యక్రమం నిర్వహిస్తుంది. ప్రధాన మంత్రి నరేంద్రమోదీ రేపు న్యూఢిల్లీలో ఈ

కార్యక్రమాన్ని ప్రారంభిస్తారు.డాక్యుమెంటరీ చిత్ర ప్రదర్శన, ప్రత్యేక తపాలాబిళ్ల, నాణెం విడుదల చేస్తామని ఆ మంత్రిత్వ శాఖ తెలియజేసింది.

**ఎస్ఎస్డీ**

----------------------------

**ముంపు నివారణ పథకం**

వరంగల్ నగరంలో ముంపు నివారణకు శాశ్వత ప్రణాళికలు రూపొందించాలని వరంగల జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారద అధికారులను ఆదేశించారు. నగరంలోని చిన్నవడ్డేపల్లి చెరువు పరిసర ప్రాంతాలు లక్ష్మి గణపతి కాలనీ, ఎల్బీ నగర్ లోని అంబేద్కర్ కాలనీ తదితర ప్రాంతాలను ఆమె ఈ రోజు పరిశీలించారు. డ్రైనేజీ వ్యవస్థను సరిచేసి నీటి ప్రవహానికి అంతరాయం లేకుండా చూడాలని సూచించారు. నగర కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ ఈ పర్యటనలో పాల్గొన్నారు.

**పీటీసీ - వరంగల్**

----------------------------------

ధాన్యం కొనుగోలు

జోగులాంబ గద్వాల జిల్లా ధరూర్ మండల కేంద్రంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటైన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ బీఎం సంతోష్, గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ ఈ రోజు ప్రారంభించారు. రైతులు తెచ్చిచన ధాన్యం చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని ఎమ్మెల్యే చెప్పారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర లభిస్తుందని, రైతులు తమ ఉత్పత్తులను దళారులకు విక్రయించి నష్టపోకుండా కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలని కలెక్టర్ సూచించారు.

పీటీసీ...గద్వాల జోగులాంబ

---------------------------

పత్తి కొనుగోలు

ఆసిఫాబాద్ జిల్లాలో ఖరీఫ్ పంటకు సంబంధించి పత్తి కొనుగోలు ప్రక్రియను జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే, ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవలక్ష్మి ఈ రోజు ప్రారంభించారు. జిల్లాలోని అన్ని జిన్నింగ్ మిల్లులలో సీసీఐ ద్వారా పత్తి కొనుగోలు చేస్తామని, రైతులు తాము తీసుకువచ్చే పత్తిలో తేమ శాతం తక్కువగా ఉండేలా చూడాలని కలెక్టర్ సూచించారు. రైతులకు ఇబ్బంది కాకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.అదనపు కలెక్టర్ డేవిడ్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

పీటీసీ... ఆసిఫాబాద్

------------------------------

**మత్స్య సాగు**

ప్రభుత్వం ఉచితంగా అందించే చేప పిల్లల పెంపకంతో మత్స్యకారులు ఉపాధి పొందవచ్చని ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ అన్నారు. ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం లక్ష్మీదేవిపేట మారేడుగొండ చెరువులో ఈ రోజు చేపల విడుదల కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన ఆకాశవాణితో మాట్లాడుతూ.....

**బైట్ దివాకర టి.ఎస్. కలెక్టర్**

**పీటీసీ - ములుగు**

------------------

పోలీసు భరోసా...

సైబర్ మోసాలను ఎదుర్కోవడం, మాదకద్రవ్యాల నిర్మూల తదితర అంశాల పట్ల విద్యార్థినులు పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూర్యాపేట జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ నరసింహ అన్నారు. సమాజంలో సైబర్ మోసాలు అత్యంత ప్రమాదకరంగా ఉన్నాయని, వాటి నివారణలో వారియర్స్‌గా పనిచేయాలని పిలుపునిచ్చారు. '

పీటీసీ....నల్లగొండ

------------------------------

**సైబర్ మోసాలు**

సైబర్ నేరాలను ఎదుర్కోవడంపై మంచిర్యాలలో పోలీస్ శాఖ ఈ రోజు ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహించింది. సెల్ ఫోన్ల వినియోగాన్ని అసరాగా చేసుకుని ఈ నేరాలకు పాల్పడుతున్నారని ప్రధానంగా నిరుద్యోగులు, మహిళలు లక్ష్యంగా ఈ నేరాలు కొనసాగుతున్నాయని మంచిర్యాల ఏసీపీ ప్రకాష్ అన్నారు. సైబర్ నేరాలు ఎదురైతే వెంటనే పోలీసులను సంప్రదించాలని ఆయన సూచించారు.

**పీటీసీ - మంచిర్యాల**

-------------------------

**టాస్క్ ఫోర్స్ తనిఖీలు**

మద్యాన్ని గరిష్ఠ ధర కంటే ఎక్కువ అమ్మితే కఠిన చర్యలుంటాయని జోగులాంబ గద్వాల జిల్లా ఎక్సైజ్ సీఐ గణపతి రెడ్డి హెచ్చరించారు. జిల్లా కేంద్రంలోని మద్యం దుకాణాలను రాష్ట్ర ఎక్సైజ్ టాస్క్ ఫోర్స్ అధికారులు ఈ రోజు తనిఖీ చేశారు. త్వరలో మద్యం నూతన విధానం అమలులోకి రానున్న నేపథ్యంలో మద్యం వ్యాపారులు ఇప్పటి వరకు ఉన్న నిల్వల వివరాలను అందజేయాలని ఆదేశించారు.

**పీటీసీ - జోగులాంబ గద్వాల**

-------------------------

**వాతావరణం**

రాగల 24 గంటల్లో రాష్ట్రంలోని పలు జిల్లాల్లో తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు కురుస్తాయని వాతావరణ కేంద్రం తెలిపింది. ఈ రోజు పలు జిల్లాల్లో అక్కడక్కడ వర్షం కురిసింది. గడిచిన 24 గంటల్లో జోగులాంబ గద్వాల జిల్లాలో అత్యధికంగా 5 సెంటి మీటర్లు, నాగర్ కర్నూల్ జిల్లాలో 3 సెంటి మీటర్ల వర్షపాతం నమోదైనట్లు పేర్కొంది.

**డెస్క్**

-------------------------------

**సైకిళ్ల పంపిణీ**

రాజన్న సిరిసిల్ల జిల్లా మండలం కేంద్రం చందుర్తి, మల్యాలలోని ఉన్నత పాఠశాల 10వ తరగతి విద్యార్థులకు బీజేపీ వేములవాడ నియోజకవర్గ ఇంఛార్జ్ చెన్నమనేని వికాస్ రావు ఈ రోజు సైకిళ్లు పంపిణీ చేశారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ సీఎస్ఆర్ నిధులతో ఈ సైకిళ్లను సమకూర్చారు.

**పీటీసీ – రాజసన్న సిరిసిల్ల**

--------------------------